న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు మొదలయ్యాయని, కేంద్ర పాలిత ప్రాంతానికి మళ్లీ రాష్ట్ర హోదా లభిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. శ్రీనగర్‌లో గురువారం అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనతోపాటు రూ. 1,500 కోట విలువైన 84 ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మోడీ ప్రసంగిస్తూ కశ్మీర్‌లో ఇటీవల జరిగిన ఉగ్ర దాడులను కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని, జమ్మూ కశ్మీర్ శత్రువులకు గట్టిగా బుద్ధి చెబుతామని తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో జమ్మూ కశ్మీరుకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనడాన్ని ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్య విజయానికి యువజనులు కృషి చేశారని మోడీ అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 అనే అడ్డు గోడ 2019లో కూలిపోయిందని, రాజ్యాంగ ఫలాలు ఇక్కడి ప్రజలందరికీ దక్కుతున్నాయని ప్రధాని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లో ఈరోజు భారత రాజ్యాంగం నిజంగా అమలవుతోందని మోడీ చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లో శాంతి, అభివృద్ధిని వ్యతిరేకించే శక్తులు దీన్ని అడ్డుకోవడానికి తమ చివరి వంతు ప్రయత్నాలు చేస్తున్నాయని, అయితే వారి ఆటలు సాగబోవని, కశ్మీరులో శాశ్వతంగా శాంతిని నెలకొల్పుతామని ప్రధాని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన ఉగ్ర దాడులను కేంద్రం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల సమావేశం నిర్వహించి మొత్తం యంత్రాంగాన్ని సమీక్షించారని ఆయన తెలిపార. జమ్మూ కశ్మీరు శత్రువులను శిక్షించడానికి ఏ అవకాశాన్ని దులుకోబోమని ప్రధాని తెలిపారు.

కల్తీ కాటుకు 38 మంది బలి

- తమిళనాడులో పెరుగుతున్న మృతుల సంఖ్య
- కరుణాపురంలో కన్నీటి సుడులు
- దర్యాప్తునకు ఏకసభ్య కమిషన్
- బాధ్యులను శిక్షిస్తామన్న ముఖ్యమంత్రి స్టాలిన్

కల్తీసారా బాధితులను పరామర్శిస్తున్న తమిళనాడు మంత్రి ఉదయనిధి

కళ్లకురిచి/చెన్నై : తమిళనాడులోని కళ్లకురిచి జిల్లా కరుణాపురంలో కల్తీ సారా మృతుల సంఖ్య గురువారానికి 34కు చేరింది. కరుణాపురం, చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. అక్రమ, కల్తీసారా తాగి ప్రాణాల మీదకు తెచ్చుకున్న వారి కుటుంబాలలో రోదనలకు అంతులేకుండా పోయింది. కనీసం 38 మంది అత్యంత ప్రాణాంతక మిథనాలు కలిపిన సారా సేవించిన ఘటనలో మృతి చెందారు. కాగా వంద మంది వరకూ చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇప్పటికీ పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు గురువారం తెలిపారు. రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలకు దారితీసింది. అధికారంలోని డిఎంకె ప్రభుత్వం కల్తీ సారా వ్యాపారాన్ని అడ్డుకోలేకపోతోందని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దీనిపై డిఎంకె నేతలు ఎదురుదాడికి దిగారు. ఇది సామాజిక అంశం అయిందని, అయి నా ఇటువంటి ఘటనలకు కేవలం డిఎంకె హయాంలోనే జరిగాయనే వాదన పనికిరాని దని తెలిపారు.

ఇక్కడ జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందించారు. ఇటువంటి దారుణాలు జరగకూడదు. తనకు ఈ విషాద ఘటన దిగ్భ్రాంతిని, ఆవేదనను కల్గించిందని తెలిపారు. మిథనాలు మిశ్రిత ప్రత్యేక సారా తాగడం ఈ దారుణానికి దారితీసిందని, ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తాను సంబంధిత అధికారులను ఆదేశించానని తెలిపారు.ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మద్రాసు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి గోకుల్‌దాస్ సారథ్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఇకపై జరగకుండా చేసేందుకు చేపట్టే చర్యల విషయంలో ఈ కమిషన్ సిఫార్సులు వెలువరిస్తుందన్నారు. మృతుల కుటుంబాలకు రూ 10 లక్షల పరిహారం చొప్పున అందిస్తారు. చికిత్స పొందుతున్న వారికి తలో రూ 50,000 సాయం అందిస్తారని వెల్లడించారు. కల్తీసారా ఘటనపై రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి, డిజిపిలు నివేదిక అందిస్తారని, తరువాత చర్యలు ఉంటాయని వివరించారు. కాగా ఈ విషపూరిత కల్తీ మద్యం విక్రయంతో సంబంధం ఉందని పేర్కొంటూ ఇప్పటివరకూ ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. సారా వ్యాపారులకు మిథనాలు ఎక్కడి నుంచి అందిందనేది గుర్తించి , సరఫరాదారులను శిక్షించడం జరుగుతుందన్నారు. కల్తీసారా కాటు సంభవించిన కరుణాపురం మృతులలో ఇద్దరు మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్ కూడా ఉన్నారు. జరిగిన దారుణంతో ఈ ప్రాంతం అంతా విషాదభరితం అయింది. ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రతిపక్ష నేత ఎడప్పడి కె పళనిస్వామి సందర్శించారు. బాధిత కుటుంబాలను సందర్శించారు.

ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్

రాష్ట్రపతి నియామకం, ఏడుసార్ల ఎంపి

న్యూఢిల్లీ: లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా బిజెపి ఎంపి భర్తృహరి మహతాబ్‌ను నియమించారు. లోక్‌సభకు ఏడుపర్యాయాలు ఎన్నికైన ఈ సీనియర్ పార్లమెంటేరియన్‌కు కొత్త లోక్‌సభ ప్రారంభ నిర్వాహక బాధ్యతలు అప్పగించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ గురువారం తెలిపారు. ఒడిషాలోని కటక్ నుంచి ఎంపి అయిన మహతాబ్‌ను ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగంలోని ఆర్టికల్ 95(1) పరిధిలో తనకున్న అధికారాల మేరకు నియమించారు. 18వ లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ప్రక్రియ నిర్వహణ , ఫలితం ప్రకటన వరకూ ప్రొటెం స్పీకర్ సభాపతి బాధ్యతలు నిర్వర్తిస్తారు. 18వ లోక్‌సభకు ఎన్నికైన ఎంపిలు ప్రొటెం స్పీకర్ ఎదుటనే ప్రమాణం చేస్తారు. అంతకు ముందు బిజెడిలో ముఖ్యుడైన ఎంపిగా ఉన్న మహతాబ్ లోక్‌సభ ఎన్నికలకు ముందే పార్టీ వీడి బిజెపిలో చేరారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈ నెల 24న ఆరంభం అవుతాయి. ఈ నెల 26న స్పీకర్ ఎన్నిక జరుగుతుంది.

నేడు యోగా దినోత్సవం

రాష్ట్రాలకు కేంద్రం పిలుపు

న్యూఢిల్లీ: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం(జూన్ 21) నిర్వహణలో ఉన్న అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో(ఎఎం) సామూహిక యోగాసనాల నిర్వహణకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమాలలో పాల్గొనే ప్రజలను ఉత్తేజపరిచేందుకు యోగా రాయబారులుగా ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించాలని కూడా కేంద్రం సూచించింది. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అపూర్వ చంద్ర ఇటీవల రాష్ట్రాలకు రాసిన లేఖలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. స్వీయ, సమాజం కోసం యోగ అన్నది ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇతివృత్తమని కేంద్రం తెలిపింది.

వడదెబ్బతో ఉత్తర భారతం విలవిల

114 మంది మృతి...
41,000 కేసులు నమోదు

న్యూఢిల్లీ : భానుడి తీవ్ర ప్రతాపానికి దేశ రాజధానియే కాకుండా ఉత్తరాదితోపాటు ఈశాన్య రాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో అనేక రాష్ట్రాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 1 నుంచి జూన్ 18 మధ్యకాలంలో దాదాపు 40,984 మంది వడదెబ్బకు విలవిల్లాడినట్టు అనుమానిస్తున్నారు. 114 మంది వడదెబ్బ వల్లనే ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఉత్తరప్రదేశ్‌లో 37 వడదెబ్బ మరణాలు సంభవించగా, బీహార్, రాజస్థాన్, ఒడిశా లోనూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్‌సిడిసి) ఆధ్వ ర్యంలోని ''ఉష్ణోగ్రత ప్రభావిత అనారోగ్యం, మరణాలపై జాతీయ పర్యవేక్షణ విభాగం'' వెల్లడించింది. వాస్తవ సం ఖ్య ఇంతకంటే ఎక్కువ ఉంటుందని అంచనా వేస్తున్నామని అధికార వర్గాలు వెల్లడించాయి. వడదెబ్బకు గురైన రోగులకు చికిత్స కోసం కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన ఏర్పాట్లు ప్రత్యేకంగా జరిగాయో లేదో పర్యవేక్షించాలని స్పెషల్ హీట్‌వేవ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా గురువారం అధికారులకు ఆదేశించారు. అందిన డేటా ప్రకారం జూన్ 19ప ఒక్క రోజులోనే వడదెబ్బకు నలుగురు మరణించారు.

నడ్డా ఆదేశాల ప్రకారం స్టేట్ హెల్త్ అడ్వైజరీ ఏర్పాటైంది. వడదెబ్బ బాధితులకు ఆస్పత్రుల్లో చికిత్సకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ అడ్వైజరీ ఆదేశించిం ది. పారనేషనల్ ప్రోగ్రామ్ ఫర్ క్లైమేట్ చేంజి అండ్ హ్యూ మన్ హెల్త్ (ఎన్‌పిసిసిహెచ్) ఆధ్వర్యంలో రోజువారీ నమోదైన వడదెబ్బ కేసుల వివరాలు పంపాలని అస్వస్థులైన వారి వివరాలతోపాటు ఎప్పటికప్పుడు మరణాల వివరాలను , మార్చి 1 నుంచి మొత్తం మరణాల సంఖ్యను పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

ఢిల్లీలో 24 గంటల్లో 22 వడదెబ్బ మరణాలు

ఢిల్లీలో గత 24 గంటల్లో 22 వడదెబ్బ మరణాలు సంభవించాయి. ఢిల్లీ లోని ఆర్‌ఎంఎల్, సఫ్దర్‌జంగ్, ఎల్‌ఎన్‌జెపి ఆస్పత్రుల్లో ఈ మరణాలు సంభవించాయి. గత కొన్ని రోజులుగా హీట్ వేవ్‌తో ఢిల్లీ సతమతమవుతోంది. అయితే గురువారం ఉదయం చినుకులు పడడంతో కాస్త ఊరట లభించింది. గత 24 గంటల్లో సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో చేరిన 33 మందిలో 13 మంది, రామమనోహర్ లోహియా ఆస్పత్రిలో చేరిన 22 మంది లో నలుగురు , ఎల్‌ఎన్‌జెపి ఆస్పత్రిలో చేరిన 17 మందిలో ఐదుగురు చనిపోయారు. జూన్‌లో ఒక్క వారం రోజుల్లోనే ఢిల్లీలో 196 మంది మృతి చెందారని ఓ స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. ఢిల్లీ లోని నిగంబోధ్ ఘాట్, వంటి ప్రధాన శ్మశాన వాటికలు మృతదేహాలతో కిక్కిరిసి పోతున్నట్టు సమాచారం.

మక్కాలో68 మంది భారతీయులు మృతి

సౌదీ అరేబియా మక్కాలో వివిధ దేశాలకు చెందిన హజ్ యాత్రికుల్లో 922 మంది వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 68 మంది భారతీయులు ఉన్నా రు. మరణాలు అత్యధికంగా 600 వరకు ఈజిప్టులో సంభవించాయి. ఇండోనేసియన్లు 132, జోర్డానియన్లు 60 మంది, టునీషియన్లు 35, ఇరాక్ లోని ఖుర్దిస్థాన్ రీజియన్ నుంచి 13 మంది, ఇరానియన్లు 11 మంది, సెనెగలేస్ నుంచి ముగ్గురు మరణించారు.

తెలంగాణలో భావ స్వేచ్ఛకు భంగం కలగొద్దు

- జర్నలిస్టులతోపాటు అందరికీ ఇళ్లు, విద్య, వైద్యం మా లక్ష్యం
- టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల ముగింపు సభలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

మన తెలంగాణ/ఖమ్మం బ్యూరో: భావస్వేచ్ఛకు తమ ప్రభుత్వంలో భంగం కలగదని నిర్మాణాత్మకమైన విమర్శ అవసరమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో జరుగుతున్న టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మహాసభల ము గింపు కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ మీడియా భద్రత కోసం ఒక చట్టాన్ని తీసుకరావాలనే మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచనతో తాను ఏకీభవిస్తున్నానని, ఆ చట్టాన్ని తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. పేదలందరికీ ఇల్లు, విద్య, వైద్యం ఉచితంగా అందించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని విక్రమార్క పే ర్కొన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని హామీ ఇచ్చారు. జర్నలిజంలో యాజమాన్యాల ఆలోచనలు ఎలా ఉన్నా, జర్నలిస్టు ఉన్నత ఆలోచనలతో సమాజానికి మేలు చేసే వార్తలు రాయాలని అన్నారు . జర్నలిజానికి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, ఈ విషయంలో జర్నలిస్టులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. రుణమాఫీ విషయంలో అనుమానాలు, అపోహలు వద్దని, తప్పకుండా నూరుశా తం చేసి తీరతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్ర భుత్వం ప్రజల అభిమతానికి అనుగుణంగా పని చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని, ఉద్యోగాలు తదితర సౌకర్యాలన్నీ వస్తాయని అం దరూ భావించారని, అది జరగలేదని, అదే సందర్భంలో మీడియా తో సహ ప్రజాస్వామ్యంలో ప్రజల భావ స్వేచ్ఛ విధ్వంసం అయిందని అన్నా రు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి శీల భావాలు కలిగిన ఖమ్మంలో మహాసభలు జరగడం అభినందనీయమన్నారు. ఈ సభలో మీడి యా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. జర్నలిస్టుల రాష్ట్ర నూతన అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వైరా ఎంఎల్‌ఏ మాళోత్ రాందాస్ నాయక్, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నాయుడు సత్యం టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, మహాసభల ఆహ్వాన కమిటి కార్యదర్శి, టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రుణ ఖాతా నెం.	ఒబ్లిజర్(ల)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) పేరు	మొత్తము మరియు డిమాండ్ నోటీసు తేది.	స్వాధీనతా తేది
TCHHL04530001001 62338, TCHIN0 453000100171215 & TCHHF04530001001 77567	శ్రీ తన్నీరు అనీల్ కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి తన్నీరు కవిత (సహ-రుణగ్రహీత)	21.09.2023 నాటికి రూ. 60,97,715/- (రూపాయలు అరవై లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల పదిహేను మాత్రమే)	15 జూన్, 2024

1.	కార్పొరేట్ వ్యక్తి యొక్క పేరు	టీమ్‌స్టాండ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ వ్యక్తి ఇన్‌కార్పొరేషన్ తేది	25 నవంబర్, 2020
3.	కార్పొరేట్ వ్యక్తి యొక్క ఇన్‌కార్పొరేటెడ్/ నమోదిత క్రింద అధీకృత అధికారి	కంపెనీల రిజిస్ట్రార్, హైదరాబాద్
4.	కార్పొరేట్ వ్యక్తి యొక్క గుర్తింపు నం./ పరిమిత రుణ గుర్తింపు నం.	U72900TG2020FTC146242
5.	కార్పొరేట్ వ్యక్తి యొక్క నమోదిత కార్యాలయము మరియు ప్రధాన కార్యాలయము (ఏదైనా ఉంటే) చిరునామా	ఇ.నెం. 7-1-638 నుండి 643, 314, 3వ అంతస్తు, భాను ఎన్‌క్లేవ్, సుందర్ నగర్, సంజీవ్ రెడ్డి నగర్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా- 500038
6.	కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది	19 జూన్, 2024
7	లిక్విడేటర్ పేరు, చిరునామా, ఇ-మెయిల్ చిరునామా, టెలి ఫోన్ నెం. మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: మెస్సర్స్ V7 అడ్వైజర్స్ LLP IBBI రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPE-0078/IPA-2/2023-24/50056 చిరునామా: ఫ్లాట్ నెం. 406 & 407, 4వ అంతస్తు, MGR ఎస్టేట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, ఇండియా. ఇ-మెయిల్ ఐడి: teamstandindia@gmail.com ఫోన్: +91 9014290839
8.	క్లెయిమ్‌లు దాఖలు చేయుటకు ఆఖరి తేది	18 జూలై, 2024

క్ర. సం.	వివరాలు	వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర	బయానా (ఇఎండి)	బిడ్ పెంపుదల
1	మొత్తము కార్పొరేట్ డేటార్ లక్ష్మీ ట్రాన్స్‌కాన్ ప్రైవేట్ లిమిటెడ్ (నడుస్తున్న వ్యాపార సంస్థ ప్రాతిపదికన)	22.07.2024 సోమవారం IST ఉ.11.00 గం. ల నుండి మ.01.00 గం.ల వరకు	రూ. 4.91 కోట్లు	రూ. 50 లక్షలు	రూ. 5 లక్షలు

మంత్రివర్గంలో రాజగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు

మన తెలంగాణ/అమరావతి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణాలు, కులాలు, మతాలు, బంధుత్వాలతో ప్రమేయం లేకుండా మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

రోడ్లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో గడ్కరీని ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

నీట్, నెట్‌పై కేంద్ర మంత్రి ఇంటి వద్ద నిరసనలు

25 మందికి పైగా విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ: యుజిసి నెట్ పరీక్ష రద్దు, నీట్ పీరక్ష నిర్వహణలో అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియచేస్తున్న వివిధ వ్యిర్థి సంఘాల సభ్యులు, వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పాతిక మందికి పైగా విద్యార్థులను ఢిల్లీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం వెలుపల, ఆ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నివాసం వెలుపల నిరసన తెలియచేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్, కెవైఎస్, ఎన్‌ఎస్‌యుఐ వంటి విద్యార్థి సంఘాలకు చెందిన సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ నిరసనలలో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) పదేపదే విఫలమవుతోందని, ఎన్‌టిఎని పూర్తిగా రద్దు చేయాలని జెఎన్‌యు విభాగమైన ఎఐఎస్‌ఎ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నిరసనలలో పాల్గొన్న విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని, వారిపై దాడి చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. విద్యార్థినులను అవహేళన చేస్తూ వారిపై దౌర్జన్యానికి పోలీసులు పాల్పడ్డారని ఎస్‌ఎఫ్‌ఐ ఆరోపించాయి. అయితే ఈ ఆరోపణలను పోలీసులు ఖండించారు. హై సెక్యూరిటీ జోన్లలో సెక్షన్ 144 అమలులో ఉందని, ఇక్కడ నిరసనలకు ముందస్తు తీసుకోవలసి ఉంటుందని వారు చెప్పారు.

ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

ప్రభుత్వానికి జాక్టో వినతి

మన తెలంగాణ / హైదరాబాద్ : గత ప్రభుత్వం శాసన సభలో ప్రకటించిన 5,571 పిఎస్ హెచ్‌ఎం పోస్టులు ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వాటిని వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జిఓ నెం. 11, 12 లను సవరించి అందరు ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో గత తొమ్మిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, గత ఐదేళ్లుగా బదిలీలు లేక విద్యా వ్యవస్థలో అనేక కోర్టు కేసులలో సతమతమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పదోన్నతులు, బదిలీలు మల్టీజోన్ –1 పూర్తి గావించి మల్టీ జోన్–2 కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ దేవసేన, అడిషనల్ డైరెక్టర్ లింగయ్యలకు జాక్టో నాయకులు సదానందం గౌడ్, కె.కృష్ణుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి మల్టీ జోన్–1 ప్రమోషన్‌లలో ఒక ఉపాధ్యాయుడికి మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ రావడంతో ఆయన జాయిన్ అయిన జబ్జెక్టు గాకుండా మిగిలిన ఖాళీలు ఈ షెడ్యూల్‌లోనే పూర్తి చేసి పాఠశాలల్లో సబ్జెక్టు కొరతను అధిగమించాలని సూచించారు. పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్ కంటే ముందు ఖాళీగా ఉన్న 900 పైగా పోస్టులకు అర్హతగల ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. మల్టీజోన్ –1లో బదిలీలు, పదోన్నతులలో జరిగిన పొరపాటులను సవరించి వారికి న్యాయం చేయాలని, మల్టీజోన్ II లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కోరారు.

శ్రీశైలంకు పెరిగిన వరద ప్రవాహం

జూరాల ఫుల్ .. నీటి విడుదల ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం క్రమేపి పుంజుకుంటూ వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 7113క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం 814.60అడుగులకు చేరువకాగా, నీటి నిలువ 37.14టిఎంసీలకు చేరింది. ఎగువన జూరాల ప్రాజెక్టులో నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరుకుంది. జూరాల జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్ధ్యం 9.65టిఎంసీలు కాగా గురువారం 8.94టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 2829 క్యూసెక్కుల నీరు చేరుతోంది. దీంతో జూరాల ప్రాజెక్టు నుంచి నీటివిడుదలను ప్రారంభించారు. నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల, కోయిల్ సాగర్‌తోపాటు సమాంతర కాలువలకు నీటి విడుదలను ప్రారంభించారు. జూరాలకు వస్తున్న నీటిని కాలువలకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నదిలో కూడా వరద ప్రవాహాలు పెరుగుతూ వస్తున్నాయి. సుంకేసుల బ్యారేజిలోకి ఎగువ నుంచి 1450క్యూసెక్కుల నీరు చేరుతోంది.

యుద్ధాన్ని ఆపగలరు.. పేపర్ లీకులు ఆపలేరు

- విపక్షాల దెబ్బకు మానసికంగా కూలిపోయిన ప్రధాని
- ప్రభుత్వాన్ని నడపడానికి ఇక అష్టకష్టాలు
- స్పీకర్ ఎంపిక తప్ప విద్యార్థుల వెతలు పట్టవు
- ప్రధాని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షల్లో అక్రమాలు, యుజిసినెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది

విద్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. "ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్ గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా" అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరించాలన్న ఆలోచనలో ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

ఆల్ఫా హోటల్‌కు రూ. లక్ష జరిమానా

సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్

అధికారుల దాడులు, పలు హోటళ్లకు నోటీసులు

మన తెలంగాణ/సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు . సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్డులో ఉన్న పలు హోటళ్లు , రెస్టారెంట్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ భారీగా జరిమానాలు విధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోటల్స్‌ను మూసివేయిస్తున్నారు. గత రెండు రోజులు సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన మటన్, ఫ్రిజ్‌లో నిల్వ వుంచిన మటన్, చికెన్ , ఇతర తినుబండారాలను అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ఆల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్, రాజ్ బార్‌లో ఆహార భద్రత టాస్క్‌పోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, అపరిశుభ్రత, మంచినీటి సదుపాయం లేకపోవడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉండటం, ఎలుకలు సంచరిస్తుండటం, కుళ్లిపోయిన మాంసం , ఫ్రిజ్‌లో రోజుల తరబడి నిలువ చేసిన ఆహార పదార్థాలను వేడి చేసి విక్రయించడం వంటి అనేక లోపాలు తనిఖీల్లో బయటపడ్డాయని అధికారులు తెలిపారు. ఆల్ఫా హోటల్‌లో ఆల్ఫా పేరుతో బ్రెడ్, ఐస్ క్రీంలపై మ్యానుఫాక్చరింగ్, ఎక్స్‌పాయిరీ డేట్ లేకుండా ఐఎఫ్ఎస్ఎస్ఐ ప్రమాణాలు పాటించకుండా విక్రయించడాన్ని గుర్తించామని తెలిపారు. ఆహార భద్రత ప్రమాణాలను పాటించకుండా విక్రయాలను కొనసాగిస్తున్న ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి లక్ష రుపాయాల జరిమాన విధించినట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను కోరిన టీఎన్జీవో నేతలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పెండింగ్ డిఎలను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను టీఎన్జీవో నేతలు కోరారు. శుక్రవారం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు బకాయి పడిన డి. ఏ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దానిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజకీయ జే ఏ సి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ను టీఎన్జీవో కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆచార్య కోదండరాం సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకు వచ్చి పెండింగ్ డిఎల విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ఉమాదేవి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి-1998 క్వాలిఫైయర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

సిఎం రేవంత్‌కు క్వాలిఫైడ్స్ సంఘం వినతి

మన తెలంగాణ/హైదరాబాద్: డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అరిగోసపడుతున్నారు. చేతికాడికి వచ్చిన ఉద్యోగం అధికారుల అక్రమాలకు, అవకతవకలకు చేజారిపోయింది. అర్హులైన క్వాలిఫైయ్యర్లను పక్కన పెట్టి అడ్డదారిలో అక్రమార్కులు కొంతమంది నాన్‌లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించి దారుణమైన అన్యాయం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమకు జరిగిన అన్యాయంపై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా... ఇప్పటివరకు అధికారంలో ఉన్న వారు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ చాలా సందర్భాల్లో 1998 క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారనీ, అసెంబ్లీ సాక్షిగా అభయం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రగతిభవన్‌కు పిలిపించుకొని ఉద్యోగాలు కల్పిస్తామని, కలవరపడొద్దని చెప్పారని అన్నారు. కానీ... ఆయన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యపట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతున్నామనీ, రెండు వేల మంది క్వాలిఫైడ్స్ కుటుంబాలలో వెలుగులు ప్రసరించాలని వేడుకుంటున్నామని తెలియజేశారు. 21వ తేదీనాటి కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నామని నర్సింహారెడ్డి ఆ ప్రకటనలో అభ్యర్థించారు. నిరుడు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 4,534 మంది క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారని, రేవంత్ కూడా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి తమను ఆదుకోవాలని ఆయన ఆ ప్రకటనలో అభ్యర్థించారు.

మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి

- ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సీతక్క సమీక్ష

మన తెలంగాణ/హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు, అదనపు రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయనితో కలిసి మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నమని అన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరా లు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదగాలి

కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కల్తీ వస్తువుల పైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్వాలిటీ పైమహిళా శక్తి క్యాంటిన్లు రాజీ పడొద్దని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సంప్రదాయిక పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించి, మార్పు చూపించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఆర్‌డిఓలను, అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. అదే స్ఫూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరించాలని సూచించారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందని వివరించారు. రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మహి ళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ లను అధికారులు గుర్తించాలని సూచించారు. ఆర్డీఓలు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అందు కోసం వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయుత నందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని, ప్రభుత్వ రాయితీల వరకు మహిళా సంఘాలకు కలెక్టర్లు సహకరించాలన్నారు.

ఆగస్టు 15న మరో జత యూనిఫాం ఇవ్వాలి

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యలను పారదోలేలా అధికారులు సన్నద్ధం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ ఇచ్చేలా అధికారులు కార్యచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సీఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంగా అడుగులు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించిన సంతృప్తి లేదన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామన్న సంతృప్తి అధికారులకు కలిగినప్పుడే ప్రభుత్వం విజయవంతం అవుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఆర్‌డి సీఈఓ కాత్యాయనీ, పిఆర్ అండ్ ఆర్‌డి స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వంద మంది డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్యరూపం ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నేడు 2 గంటలకు రెండు మహిళా శక్తి క్యాంటిన్లను మంత్రి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో

5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీ

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 1,364 పోస్టులు

మనతెలంగాణ/హైదరాబాద్: రైల్వే ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ అందించింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్(ఏఎల్‌పి) పోస్టుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో దక్షిణమధ్య రైల్వే పరిధిలో 1,364 పోస్టులను భర్తీ చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ఈసారి పోస్టుల సంఖ్యను మూడింతలు పెంచుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా నిర్ణయం తీసుకుంది. తొలుత 5,696 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజాగా 18,799 పోస్టులు భర్తీ చేయనున్నట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అత్యధికంగా సౌత్ సెంట్రల్ రైల్వే (సికింద్రాబాద్)లో 1,364 పోస్టులు పెరిగాయి. కాగా, ఇప్పటికే రైల్వే ఉద్యోగార్థులకు వయోపరిమితిని 30 నుంచి 33 వయస్సుకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్లికేషన్ ప్రక్రియ పూర్తి కాగా, జూలై, ఆగస్టులో సిబిటి1 పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు https://www.rrbcdg.gov.in/ వెబ్‌సైట్‌లో చూడాలని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. కంప్యూటర్ ఆధారిత ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.19,900 రూ.63,200 పే స్కేలు చెల్లిస్తామని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో స్వాగత ర్యాలీ
- బిజెపి ఓట్ల శాతం పెంచిన ప్రజలకు కిషన్‌రెడ్డి సెల్యూట్
- ర్యాలీలో కేంద్రమంత్రులతో పాటు పాల్గొన్న బిజెపి ఎంపిలు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ నుంచి తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి బేగంపేట్ ఎయిర్‌పోర్టులో పార్టీ నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. మరో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు రాగా ఇద్దరికి బీజేపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర మంత్రుల రాక, వారికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర నాయకులు, ఎంపిలు విచ్చేయడంతో వారి అనుచరగణంతో బేగంపేట్ ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో భారీ ఎత్తున స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు వారికి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్దారు. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఇరువురు మంత్రులు, రాష్ట్రంలో గెలిచిన బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ హైదరాబాద్ వచ్చి అదే రోజు కరీంనగర్ వెళ్లిపోయారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నేరుగా కరీంనగర్ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కాగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అన్ని వర్గాలు ఆదరించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతాన్ని 35 శాతానికి పెంచి జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించేలా చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ తెలంగాణ తరఫున సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన ర్యాలీలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఇటీవల ఎన్నికైన ఎంపీలు, బీజేపీ ముఖ్య నేతలు నాంపల్లి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరారు. దారిపొడవునా ప్రజలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రసూల్‌పురా, ప్యారడైజ్, రాణిగంజ్, కవాడిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ, హిమాయత్ నగర్ మీదుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పలువురు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో రాజగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు

మన తెలంగాణ/అమరావతి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణాలు, కులాలు, మతాలు, బంధుత్వాలతో ప్రమేయం లేకుండా మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

రోడ్లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో గడ్కరీని ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

నీట్, నెట్‌పై కేంద్ర మంత్రి ఇంటి వద్ద నిరసనలు

25 మందికి పైగా విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ: యుజిసి నెట్ పరీక్ష రద్దు, నీట్ పీరక్ష నిర్వహణలో అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియచేస్తున్న వివిధ వ్యిర్థి సంఘాల సభ్యులు, వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పాతిక మందికి పైగా విద్యార్థులను ఢిల్లీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం వెలుపల, ఆ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నివాసం వెలుపల నిరసన తెలియచేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్, కెవైఎస్, ఎన్‌ఎస్‌యుఐ వంటి విద్యార్థి సంఘాలకు చెందిన సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ నిరసనలలో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) పదేపదే విఫలమవుతోందని, ఎన్‌టిఎని పూర్తిగా రద్దు చేయాలని జెఎన్‌యు విభాగమైన ఎఐఎస్‌ఎ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నిరసనలలో పాల్గొన్న విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని, వారిపై దాడి చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. విద్యార్థినులను అవహేళన చేస్తూ వారిపై దౌర్జన్యానికి పోలీసులు పాల్పడ్డారని ఎస్‌ఎఫ్‌ఐ ఆరోపించాయి. అయితే ఈ ఆరోపణలను పోలీసులు ఖండించారు. హై సెక్యూరిటీ జోన్లలో సెక్షన్ 144 అమలులో ఉందని, ఇక్కడ నిరసనలకు ముందస్తు తీసుకోవలసి ఉంటుందని వారు చెప్పారు.

ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

ప్రభుత్వానికి జాక్టో వినతి

మన తెలంగాణ / హైదరాబాద్ : గత ప్రభుత్వం శాసన సభలో ప్రకటించిన 5,571 పిఎస్ హెచ్‌ఎం పోస్టులు ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వాటిని వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జిఓ నెం. 11, 12 లను సవరించి అందరు ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో గత తొమ్మిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, గత ఐదేళ్లుగా బదిలీలు లేక విద్యా వ్యవస్థలో అనేక కోర్టు కేసులలో సతమతమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పదోన్నతులు, బదిలీలు మల్టీజోన్ –1 పూర్తి గావించి మల్టీ జోన్–2 కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ దేవసేన, అడిషనల్ డైరెక్టర్ లింగయ్యలకు జాక్టో నాయకులు సదానందం గౌడ్, కె.కృష్ణుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి మల్టీ జోన్–1 ప్రమోషన్‌లలో ఒక ఉపాధ్యాయుడికి మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ రావడంతో ఆయన జాయిన్ అయిన జబ్జెక్టు గాకుండా మిగిలిన ఖాళీలు ఈ షెడ్యూల్‌లోనే పూర్తి చేసి పాఠశాలల్లో సబ్జెక్టు కొరతను అధిగమించాలని సూచించారు. పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్ కంటే ముందు ఖాళీగా ఉన్న 900 పైగా పోస్టులకు అర్హతగల ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. మల్టీజోన్ –1లో బదిలీలు, పదోన్నతులలో జరిగిన పొరపాటులను సవరించి వారికి న్యాయం చేయాలని, మల్టీజోన్ II లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కోరారు.

శ్రీశైలంకు పెరిగిన వరద ప్రవాహం

జూరాల ఫుల్ .. నీటి విడుదల ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం క్రమేపి పుంజుకుంటూ వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 7113క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం 814.60అడుగులకు చేరువకాగా, నీటి నిలువ 37.14టిఎంసీలకు చేరింది. ఎగువన జూరాల ప్రాజెక్టులో నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరుకుంది. జూరాల జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్ధ్యం 9.65టిఎంసీలు కాగా గురువారం 8.94టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 2829 క్యూసెక్కుల నీరు చేరుతోంది. దీంతో జూరాల ప్రాజెక్టు నుంచి నీటివిడుదలను ప్రారంభించారు. నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల, కోయిల్ సాగర్‌తోపాటు సమాంతర కాలువలకు నీటి విడుదలను ప్రారంభించారు. జూరాలకు వస్తున్న నీటిని కాలువలకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నదిలో కూడా వరద ప్రవాహాలు పెరుగుతూ వస్తున్నాయి. సుంకేసుల బ్యారేజిలోకి ఎగువ నుంచి 1450క్యూసెక్కుల నీరు చేరుతోంది.

యుద్ధాన్ని ఆపగలరు.. పేపర్ లీకులు ఆపలేరు

- విపక్షాల దెబ్బకు మానసికంగా కూలిపోయిన ప్రధాని
- ప్రభుత్వాన్ని నడపడానికి ఇక అష్టకష్టాలు
- స్పీకర్ ఎంపిక తప్ప విద్యార్థుల వెతలు పట్టవు
- ప్రధాని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు



న్యూఢిల్లీ: నీట్ పరీక్షల్లో అక్రమాలు, యుజిసినెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, విశ్వరూపం ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది విద్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమేనని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. "ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్ గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయన(మోడీ) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా" అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరింపచేయాలన్న ఆలోచన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకేజి అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

ఆల్ఫా హోటల్‌కు రూ. లక్ష జరిమానా

సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు, పలు హోటళ్లకు నోటీసులు

మన తెలంగాణ/సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్డులో ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ భాగంగా జరిమానాలు విధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోటల్స్‌ను మూసివేయిస్తున్నారు. గత రెండు రోజులు సికింద్రాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన మటన్, ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన మటన్, చికెన్, ఇతర తినుబండారాలను అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న అల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్, రాజ్ బార్‌లో ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, అపరిశుభ్రత, మౌలిక సదుపాయం లేకపోవడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉండటం, ఎలుకలు సంచరిస్తుండటం, కుళ్లిపోయిన మాంసం, ఫ్రిజ్‌లో రోజుల తరబడి నిలువ చేసిన ఆహార పదార్థాలను వేడి చేసి విక్రయించడం వంటి అనేక లోపాలు తనిఖీల్లో బయటపడ్డాయని అధికారులు తెలిపారు. ఆల్ఫా హోటల్‌లో ఆల్ఫా పేరుతో బ్రెడ్, బన్ క్రీంలపై మ్యానుఫాక్చరింగ్, ఎక్స్‌పైరీ డేట్ లేకుండా ఐఎస్‌ఎస్‌ఎఐ ప్రమాణాలు పాటించకుండా విక్రయించడాన్ని గుర్తించామని తెలిపారు. ఆహార భద్రత ప్రమాణాలను పాటించకుండా విక్రయాలను కొనసాగిస్తున్న ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి లక్ష రూపాయల జరిమానా విధించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను కోరిన టీఎన్జీవో నేతలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పెండింగ్ డిఎలను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను టీఎన్జీవో నేతలు కోరారు. శుక్రవారం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు బకాయి పడిన డి. ఎ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దానిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజకీయ జే ఏ సి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ను టీఎన్జీవో కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆచార్య కోదండరాం సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకు వచ్చి పెండింగ్ డిఎల విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ఉమాదేవి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి-1998 క్వాలిఫైయర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

సిఎం రేవంత్‌కు క్వాలిఫైడ్స్ సంఘం వినతి

మన తెలంగాణ/హైదరాబాద్: డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అరిగోసపడుతున్నారు. చేతికాడికి వచ్చిన ఉద్యోగం అధికారుల అక్రమాలు, అవకతవకలతో చేజారిపోయింది. అర్హులైన క్వాలిఫైయర్లను పక్కన పెట్టి అడ్డదారిలో అక్రమార్కుల కొంతమంది నాన్‌లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించి దారుణమైన అన్యాయం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమకు జరిగిన అన్యాయంపై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా... ఇప్పటివరకు అధికారంలో ఉన్న వారు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ చాలా సందర్భాల్లో 1998 క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, అసెంబ్లీ సాక్షిగా అభయం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రగతిభవన్‌కు పిలిపించుకొని ఉద్యోగాలు కల్పిస్తామని, కలవరపడొద్దని చెప్పారని అన్నారు. కానీ... ఆయన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యపట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతున్నామని, రెండు వేల మంది క్వాలిఫైడ్స్ కుటుంబాలలో వెలుగులు ప్రసరింపజేయాలని వేడుకుంటున్నామని తెలియజేశారు. 21వ తేదీనాటి కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నామని నర్సింహారెడ్డి ఆ ప్రకటనలో అభ్యర్థించారు. నిరుడు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 4,534 మంది క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారని, రేవంత్ కూడా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి తమను ఆదుకోవాలని ఆయన ఆ ప్రకటనలో అభ్యర్థించారు.

మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి

- ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సీతక్క సమీక్ష

మన తెలంగాణ/హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలెప్‌మెంట్ అధికారులు, అదనపు రూరల్ డెవలెప్‌మెంట్ అధికారులతో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయనితో కలిసి మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నమని అన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరా లు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదగాలి

కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కల్తీ వస్తువుల పైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్వాలిటీ పైమహిళా శక్తి క్యాంటిన్లు రాజీ పడొద్దని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సంప్రదాయిక పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించి, మార్పు చూపించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఆర్‌డిఓలను, అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. అదే స్ఫూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరించాలని సూచించారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందని వివరించారు. రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ లను అధికారులు గుర్తించాలని సూచించారు. ఆర్డీఓలు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అందు కోసం వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయుత నందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని, ప్రభుత్వ రాయితీల వరకు మహిళా సంఘాలకు కలెక్టర్లు సహకరించాలన్నారు.

ఆగస్టు 15న మరో జత యూనిఫాం ఇవ్వాలి

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యలను పారదోలేలా అధికారులు సన్నద్ధం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ ఇచ్చేలా అధికారులు కార్యచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సీఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంగా అడుగులు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించిన సంతృప్తి లేదన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామన్న సంతృప్తి అధికారులకు కలిగిన పుడే ప్రభుత్వం విజయవంతం అవుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఆర్‌డి సీఈఓ కాత్యాయనీ, పిఆర్ అండ్ ఆర్‌డి స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వంద మంది డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్యరూపం ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నేడు 2 గంటలకు రెండు మహిళా శక్తి క్యాంటిన్లను మంత్రి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో

5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీ

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 1,364 పోస్టులు

మనతెలంగాణ/హైదరాబాద్: రైల్వే ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ అందించింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్(ఏఎల్‌పి) పోస్టుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో దక్షిణమధ్య రైల్వే పరిధిలో 1,364 పోస్టులను భర్తీ చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ఈసారి పోస్టుల సంఖ్యను మూడింతలు పెంచుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా నిర్ణయం తీసుకుంది. తొలుత 5,696 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజాగా 18,799 పోస్టులు భర్తీ చేయనున్నట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అత్యధికంగా సౌత్ సెంట్రల్ రైల్వే (సికింద్రాబాద్)లో 1,364 పోస్టులు పెరిగాయి. కాగా, ఇప్పటికే రైల్వే ఉద్యోగార్థులకు వయోపరిమితిని 30 నుంచి 33 వయస్సుకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్లికేషన్ ప్రక్రియ పూర్తి కాగా, జూలై, ఆగస్టులో సిబిటి1 పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు https://www.rrbcdg.gov.in/ వెబ్‌సైట్‌లో చూడాలని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. కంప్యూటర్ ఆధారిత ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.19,900 రూ.63,200 పే స్కేలు చెల్లిస్తామని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో స్వాగత ర్యాలీ
- బిజెపి ఓట్ల శాతం పెంచిన ప్రజలకు కిషన్‌రెడ్డి సెల్యూట్
- ర్యాలీలో కేంద్రమంత్రులతో పాటు పాల్గొన్న బిజెపి ఎంపిలు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ నుంచి తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి బేగంపేట్ ఎయిర్‌పోర్టులో పార్టీ నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. మరో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు రాగా ఇద్దరికి బీజేపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర మంత్రుల రాక, వారికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర నాయకులు, ఎంపిలు విచ్చేయడంతో వారి అనుచరగణంతో బేగంపేట్ ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో భారీ ఎత్తున స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు వారికి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్దారు. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఇరువురు మంత్రులు, రాష్ట్రంలో గెలిచిన బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ హైదరాబాద్ వచ్చి అదే రోజు కరీంనగర్ వెళ్లిపోయారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నేరుగా కరీంనగర్ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కాగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అన్ని వర్గాలు ఆదరించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతాన్ని 35 శాతానికి పెంచి జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించేలా చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ తెలంగాణ తరపున సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన ర్యాలీలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఇటీవల ఎన్నికైన ఎంపిలు, బీజేపీ ముఖ్య నేతలు నాంపల్లి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరారు. దారిపొడవునా ప్రజలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రసూల్‌పుర, ప్యారడైజ్, రాణిగంజ్, కవాడిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ, హిమాయత్ నగర్ మీదుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పలువురు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో రాజగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు

మన తెలంగాణ/అమరావతి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణాలు, కులాలు, మతాలు, బంధుత్వాలతో ప్రమేయం లేకుండా మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

రోడ్లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో గడ్కరీని ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

నీట్, నెట్‌పై కేంద్ర మంత్రి ఇంటి వద్ద నిరసనలు

25 మందికి పైగా విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ: యుజిసి నెట్ పరీక్ష రద్దు, నీట్ పీరక్ష నిర్వహణలో అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియచేస్తున్న వివిధ వ్యిర్థి సంఘాల సభ్యులు, వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పాతిక మందికి పైగా విద్యార్థులను ఢిల్లీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం వెలుపల, ఆ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నివాసం వెలుపల నిరసన తెలియచేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్, కెవైఎస్, ఎన్‌ఎస్‌యుఐ వంటి విద్యార్థి సంఘాలకు చెందిన సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ నిరసనలలో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) పదేపదే విఫలమవుతోందని, ఎన్‌టిఎని పూర్తిగా రద్దు చేయాలని జెఎన్‌యు విభాగమైన ఎఐఎస్‌ఎ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నిరసనలలో పాల్గొన్న విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని, వారిపై దాడి చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. విద్యార్థినులను అవహేళన చేస్తూ వారిపై దౌర్జన్యానికి పోలీసులు పాల్పడ్డారని ఎస్‌ఎఫ్‌ఐ ఆరోపించాయి. అయితే ఈ ఆరోపణలను పోలీసులు ఖండించారు. హై సెక్యూరిటీ జోన్లలో సెక్షన్ 144 అమలులో ఉందని, ఇక్కడ నిరసనలకు ముందస్తు తీసుకోవలసి ఉంటుందని వారు చెప్పారు.

ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

ప్రభుత్వానికి జాక్టో వినతి

మన తెలంగాణ / హైదరాబాద్ : గత ప్రభుత్వం శాసన సభలో ప్రకటించిన 5,571 పిఎస్ హెచ్‌ఎం పోస్టులు ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వాటిని వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జిఓ నెం. 11, 12 లను సవరించి అందరు ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో గత తొమ్మిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, గత ఐదేళ్లుగా బదిలీలు లేక విద్యా వ్యవస్థలో అనేక కోర్టు కేసులలో సతమతమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పదోన్నతులు, బదిలీలు మల్టీజోన్ –1 పూర్తి గావించి మల్టీజోన్–2 కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ దేవసేన, అడిషనల్ డైరెక్టర్ లింగయ్యలకు జాక్టో నాయకులు సదానందం గౌడ్, కె.కృష్ణుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి మల్టీజోన్–1 ప్రమోషన్‌లలో ఒక ఉపాధ్యాయుడికి మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ రావడంతో ఆయన జాయిన్ అయిన జబ్జెక్టు గాకుండా మిగిలిన ఖాళీలు ఈ షెడ్యూల్‌లోనే పూర్తి చేసి పాఠశాలల్లో సబ్జెక్టు కొరతను అధిగమించాలని సూచించారు. పండిట్, పిఈటిల అప్‌గ్రెడేషన్ కంటే ముందు ఖాళీగా ఉన్న 900 పైగా పోస్టులకు అర్హతగల ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. మల్టీజోన్ –1లో బదిలీలు, పదోన్నతులలో జరిగిన పొరపాటులను సవరించి వారికి న్యాయం చేయాలని, మల్టీజోన్ II లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కోరారు.

శ్రీశైలంకు పెరిగిన వరద ప్రవాహం

జూరాల ఫుల్ .. నీటి విడుదల ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం క్రమేపి పుంజుకుంటూ వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 7113క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం 814.60అడుగులకు చేరువకాగా, నీటి నిలువ 37.14టిఎంసీలకు చేరింది. ఎగువన జూరాల ప్రాజెక్టులో నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరుకుంది. జూరాల జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం 9.65టిఎంసీలు కాగా గురువారం 8.94టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 2829 క్యూసెక్కుల నీరు చేరుతోంది. దీంతో జూరాల ప్రాజెక్టు నుంచి నీటివిడుదలను ప్రారంభించారు. నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల, కోయిల్ సాగర్‌తోపాటు సమాంతర కాలువలకు నీటి విడుదలను ప్రారంభించారు. జూరాలకు వస్తున్న నీటిని కాలువలకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నదిలో కూడా వరద ప్రవాహాలు పెరుగుతూ వస్తున్నాయి. సుంకేసుల బ్యారేజిలోకి ఎగువ నుంచి 1450క్యూసెక్కుల నీరు చేరుతోంది.

యుద్ధాన్ని ఆపగలరు.. పేపర్ లీకులు ఆపలేరు

- విపక్షాల దెబ్బకు మానసికంగా కూలిపోయిన ప్రధాని
- ప్రభుత్వాన్ని నడపడానికి ఇక అష్టకష్టాలు
- స్పీకర్ ఎంపిక తప్ప విద్యార్థుల వెతలు పట్టవు
- ప్రధాని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసినెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మానసిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, విస్మయం ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది విద్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. "ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని, ఇజ్రాయెల్ గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయన(మోడీ) పరీక్ష పత్రాల లీకేజీలను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా" అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరింపచేస్తున్నారని, తగిన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయం పైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

ఆల్ఫా హోటల్‌కు రూ. లక్ష జరిమానా

సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు, పలు హోటళ్లకు నోటీసులు

మన తెలంగాణ/సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్డులో ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ భారీగా జరిమానాలు విధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోటళ్లను మూసివేయిస్తున్నారు. గత రెండు రోజులు సికింద్రాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన మటన్, ఫ్రిజ్‌లో నిల్వ వుంచిన మటన్, చికెన్, ఇతర తినుబండారాలను అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ఆల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్, రాజ్ బార్‌లో ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించక పోవడం, అపరిశుభ్రత, సదుపాయం లేకపోవడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉండటం, ఎలుకలు సంచరిస్తుండటం, కుళ్లిపోయిన మాంసం, ఫ్రిజ్‌లో రోజుల తరబడి నిలువ చేసిన ఆహార పదార్థాలను వేడి చేసి విక్రయించడం వంటి అనేక లోపాలు తనిఖీల్లో బయటపడ్డాయని అధికారులు తెలిపారు. ఆల్ఫా హోటల్‌లో ఆల్ఫా పేరుతో బ్రెడ్, ఐస్ క్రీంలపై మ్యానుఫాక్చరింగ్, ఎక్స్‌పాయిరీ డేట్ లేకుండా ఐఎఫ్‌ఎస్‌ఎస్‌ఐ ప్రమాణాలు పాటించకుండా విక్రయించడాన్ని గుర్తించామని తెలిపారు. ఆహార భద్రత ప్రమాణాలను పాటించకుండా విక్రయాలను కొనసాగిస్తున్న ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి లక్ష రుపాయాల జరిమాన విధించినట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను కోరిన టీఎన్జీవో నేతలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పెండింగ్ డిఎలను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను టీఎన్జీవో నేతలు కోరారు. శుక్రవారం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు బకాయి పడిన డి. ఏ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దానిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజకీయ జే ఏ సి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ను టీఎన్జీవో కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్‌ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆచార్య కోదండరాం సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకు వచ్చి పెండింగ్ డిఎల విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ఉమాదేవి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి-1998 క్వాలిఫైయర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

సిఎం రేవంత్‌కు క్వాలిఫైడ్స్ సంఘం వినతి

మన తెలంగాణ/హైదరాబాద్: డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అరిగోసపడుతున్నారు. చేతికాడికి వచ్చిన ఉద్యోగం అధికారుల అక్రమాలకు, అవకతవకలకు చేజారిపోయింది. అర్హులైన క్వాలిఫైయ్యర్లను పక్కన పెట్టి అడ్డదారిలో అక్రమార్కులు కొంతమంది నాన్‌లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించి దారుణమైన అన్యాయం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమకు జరిగిన అన్యాయంపై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా... ఇప్పటివరకు అధికారంలో ఉన్న వారు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ చాలా సందర్భాల్లో 1998 క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారనీ, అసెంబ్లీ సాక్షిగా అభయం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రగతిభవన్‌కు పిలిపించుకొని ఉద్యోగాలు కల్పిస్తామని, కలవరపడొద్దని చెప్పారని అన్నారు. కానీ... ఆయన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యపట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతున్నామనీ, రెండు వేల మంది క్వాలిఫైడ్స్ కుటుంబాలలో వెలుగులు ప్రసరించాలని వేడుకుంటున్నామని తెలియజేశారు. 21వ తేదీనాటి కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నామని నర్సింహారెడ్డి ఆ ప్రకటనలో అభ్యర్థించారు. నిరుడు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 4,534 మంది క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారని, రేవంత్ కూడా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి తమను ఆదుకోవాలని ఆయన ఆ ప్రకటనలో అభ్యర్థించారు.

మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి

- ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సీతక్క సమీక్ష

మన తెలంగాణ/హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు, అదనపు రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయనితో కలిసి మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నమని అన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరా లు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదగాలి

కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కల్తీ వస్తువుల పైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్వాలిటీ పైమహిళా శక్తి క్యాంటిన్లు రాజీ పడొద్దని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సంప్రదాయిక పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించి, మార్పు చూపించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఆర్‌డిఓలను, అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. అదే స్పూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరించాలని సూచించారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందని వివరించారు. రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మహి ళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ లను అధికారులు గుర్తించాలని సూచించారు. ఆర్డీఓలు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అందు కోసం వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయుత నందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని, ప్రభుత్వ రాయితీల వరకు మహిళా సంఘాలకు కలెక్టర్లు సహకరించాలన్నారు.

ఆగస్టు 15న మరో జత యూనిఫాం ఇవ్వాలి

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యలను పారదోలేలా అధికారులు సన్నద్ధం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ ఇచ్చేలా అధికారులు కార్యచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సీఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంగా అడుగులు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించిన సంతృప్తి లేదన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామన్న సంతృప్తి అధికారులకు కలిగినప్పుడే ప్రభుత్వం విజయవంతం అవుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఆర్‌డి సీఈఓ కాత్యాయనీ, పిఆర్ అండ్ ఆర్‌డి స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వంద మంది డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం

ముఖ్యమంత్రు రేవంత్‌రెడ్డి ఆలోచనలకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్యరూపం ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నేడు 2 గంటలకు రెండు మహిళా శక్తి క్యాంటిన్లను మంత్రి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీ

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 1,364 పోస్టులు

మనతెలంగాణ/హైదరాబాద్: రైల్వే ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ అందించింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్(ఏఎల్‌పి) పోస్టుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో దక్షిణమధ్య రైల్వే పరిధిలో 1,364 పోస్టులను భర్తీ చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ఈసారి పోస్టుల సంఖ్యను మూడింతలు పెంచుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా నిర్ణయం తీసుకుంది. తొలుత 5,696 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజాగా 18,799 పోస్టులు భర్తీ చేయనున్నట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అత్యధికంగా సౌత్ సెంట్రల్ రైల్వే (సికింద్రాబాద్)లో 1,364 పోస్టులు పెరిగాయి. కాగా, ఇప్పటికే రైల్వే ఉద్యోగార్థులకు వయోపరిమితిని 30 నుంచి 33 వయస్సుకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్లికేషన్ ప్రక్రియ పూర్తి కాగా, జూలై, ఆగస్టులో సిబిటి1 పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు https://www.rrbcdg.gov.in/ వెబ్‌సైట్‌లో చూడాలని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. కంప్యూటర్ ఆధారిత ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.19,900 రూ.63,200 పే స్కేలు చెల్లిస్తామని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో స్వాగత ర్యాలీ
- బిజెపి ఓట్ల శాతం పెంచిన ప్రజలకు కిషన్‌రెడ్డి సెల్యూట్
- ర్యాలీలో కేంద్రమంత్రులతో పాటు పాల్గొన్న బిజెపి ఎంపిలు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ నుంచి తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి బేగంపేట్ ఎయిర్‌పోర్టులో పార్టీ నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. మరో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు రాగా ఇద్దరికి బీజేపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర మంత్రుల రాక, వారికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర నాయకులు, ఎంపిలు విచ్చేయడంతో వారి అనుచరగణంతో బేగంపేట్ ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో భారీ ఎత్తున స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు వారికి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్దారు. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఇరువురు మంత్రులు, రాష్ట్రంలో గెలిచిన బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ హైదరాబాద్ వచ్చి అదే రోజు కరీంనగర్ వెళ్లిపోయారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నేరుగా కరీంనగర్ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కాగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అన్ని వర్గాలు ఆదరించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతాన్ని 35 శాతానికి పెంచి జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించేలా చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ తెలంగాణ తరఫున సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన ర్యాలీలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఇటీవల ఎన్నికైన ఎంపీలు, బీజేపీ ముఖ్య నేతలు నాంపల్లి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరారు. దారిపొడవునా ప్రజలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి రసూల్‌పురా, ప్యారడైజ్, రాణిగంజ్, కవాడిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ, హిమాయత్ నగర్ మీదుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పలువురు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో రాజగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు

మన తెలంగాణ/అమరావతి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు కోరారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణాలు, కులాలు, మతాలు, బంధుత్వాలతో ప్రమేయం లేకుండా మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

రోడ్లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో గడ్కరీని ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

శ్రీశైలంకు పెరిగిన వరద ప్రవాహం

మనతెలంగాణ/హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం క్రమేపి పుంజుకుంటూ వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 7113క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు లో నీటి మట్టం 814.60అడుగులకు చేరువకాగా, నీటి నిలువ 37.14టిఎంసీలకు చేరింది. ఎగువన జూరాల ప్రాజెక్టులో నీటి నిలువ గరిష్ట స్థాయి కి చేరుకుంది. జూరాల జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం 9.65టిఎంసీలు కాగా గురువారం 8.94టిఎంసీల నీరు నిలువ ఉంది.

యుద్ధాన్ని ఆపగలరు.. పేపర్ లీకులు ఆపలేరు

- విపక్షాల దెబ్బకు మానసికంగా కూలిపోయిన ప్రధాని
- ప్రభుత్వాన్ని నడపడానికి ఇక అష్టకష్టాలు
- స్పీకర్ ఎంపిక తప్ప విద్యార్థుల వెతలు పట్టవు
- ప్రధాని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసినెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది



విద్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. "ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్ గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా" అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరించాలన్న ఆలోచన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

ఆల్ఫాహోటల్‌కు రూ. లక్ష జరిమానా

సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్

అధికారుల దాడులు, పలు హోటళ్లకు నోటీసులు

మన తెలంగాణ/సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు . సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్డులో ఉన్న పలు హోటళ్లు , రెస్టారెంట్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ భారీగా జరిమానాలు విధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోటల్స్‌ను మూసివేయిస్తున్నారు. గత రెండు రోజులు సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన మటన్, ఫ్రిజ్‌లో నిల్వ వుంచిన మటన్, చికెన్ , ఇతర తినుబండారాలను అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ఆల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్, రాజ్ బార్‌లో ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, అపరిశుభ్రత, మంచినీటి సదుపాయం లేకపోవడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉండటం, ఎలుకలు సంచరిస్తుండటం, కుళ్లిపోయిన మాంసం , ఫ్రిజ్‌లో రోజుల తరబడి నిలువ చేసిన ఆహార పదార్థాలను వేడి చేసి విక్రయించడం వంటి అనేక లోపాలు తనిఖీల్లో బయటపడ్డాయని అధికారులు తెలిపారు. ఆల్ఫా హోటల్‌లో ఆల్ఫా పేరుతో బ్రెడ్, ఐస్ క్రీంలపై మ్యానుఫాక్చరింగ్, ఎక్స్‌పాయిరీ డేట్ లేకుండా ఐఎఫ్‌ఎస్‌ఎస్‌ఐ ప్రమాణాలు పాటించకుండా విక్రయించడాన్ని గుర్తించామని తెలిపారు. ఆహార భద్రత ప్రమాణాలను పాటించకుండా విక్రయాలను కొనసాగిస్తున్న ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి లక్ష రుపాయాల జరిమాన విధించినట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను కోరిన టీఎన్జీవో నేతలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పెండింగ్ డిఎలను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను టీఎన్జీవో నేతలు కోరారు. శుక్రవారం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు బకాయి పడిన డి. ఎ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దీనిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజకీయ జే ఏ సి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ను టీఎన్జీవో కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ఎం హుస్సేని (ముజీబ్) ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆచార్య కోదండరాం సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకు వచ్చి పెండింగ్ డిఎలు విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో సంఘ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ఉమాదేవి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి-1998 క్వాలిఫైయర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

సిఎం రేవంత్‌కు క్వాలిఫైడ్స్ సంఘం వినతి

మన తెలంగాణ/హైదరాబాద్: డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అరిగోసపడుతున్నారు. చేతికాడికి వచ్చిన ఉద్యోగం అధికారుల అక్రమాలు, అవకతవకలకు చేజారిపోయింది. అర్హులైన క్వాలిఫైయర్లను పక్కన పెట్టి అడ్డదారిలో అక్రమార్కులు కొంతమంది నాన్‌లోకల్ అభ్యర్థులకు ఉపాధ్యాయులుగా నియమించి దారుణమైన అన్యాయం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమకు జరిగిన అన్యాయం పై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా... ఇప్పటివరకు అధికారంలో ఉన్న వారు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చాలా సందర్భాల్లో 1998 క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, అసెంబ్లీ సాక్షిగా అభయం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రగతిభవన్‌కు పిలిపించుకొని ఉద్యోగాలు కల్పిస్తామని, కలవరపడొద్దని చెప్పారని అన్నారు. కానీ... ఆయన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యపట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతున్నామని, రెండు వేల మంది క్వాలిఫైడ్స్ కుటుంబాలలో వెలుగులు ప్రసరింపజేయాలని వేడుకుంటున్నామని తెలియజేశారు. 21వ తేదీనాటి కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నామని నర్సింహారెడ్డి ఆ ప్రకటనలో అభ్యర్థించారు. నిరుడు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 4,534 మంది క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారని, కేంద్రం కూడా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి తమను ఆదుకోవాలని ఆయన ఆ ప్రకటనలో అభ్యర్థించారు.

మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి

- ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సీతక్క సమీక్ష

మన తెలంగాణ/హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్యం పడుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు, అదనపు రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయనీ దేవి తో కలిసి మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరాలకు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదగాలి

కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కల్తీ వస్తువుల పైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్వాలిటీ పైమహిళా శక్తి క్యాంటిన్లు రాజీ పడొద్దని సూచించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, ఇప్పపువ్వు లడ్డులు, సర్వాగి వంటి సంప్రదాయక పోషకాహారాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించి, మార్పు చూపించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఆర్‌డిఓలను, అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. అదే స్ఫూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరించాలని సూచించారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందని వివరించారు. రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళా శక్తి సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ ను అధికారులు గుర్తించాలని సూచించారు. ఆర్డీఓలు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అందు కోసం వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత నందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని, ప్రభుత్వ కొనుగోళ్ల వరకు మహిళా సంఘాలకు కలెక్టర్లు సహకరించాలన్నారు.

ఆగస్టు 15న మరో జత యూనిఫామ్ ఇవ్వాలి

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యలను పారదోలేలా అధికారులు సన్నద్ధం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ ఇచ్చేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సీఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంగా అడుగులు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించిన సంతృప్తి లేదన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామన్న సంతృప్తి అధికారులకు కలిగినపుడే ప్రభుత్వం విజయవంతం అవుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఆర్‌డి సీఈఓ కాత్యాయనీ, పిఆర్ అండ్ ఆర్‌డి స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వంద మంది డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం

ముఖ్యమంత్రు రేవంత్‌రెడ్డి ఆలోచనలకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్యరూపం ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నేడు 2 గంటలకు రెండు మహిళా శక్తి క్యాంటిన్లను మంత్రి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో

5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీ

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 1,364 పోస్టులు

మనతెలంగాణ/హైదరాబాద్: రైల్వే ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ అందించింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్(ఏఎల్‌పి) పోస్టుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో దక్షిణమధ్య రైల్వే పరిధిలో 1,364 పోస్టులను భర్తీ చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ఈసారి పోస్టుల సంఖ్యను మూడింతలు పెంచుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా నిర్ణయం తీసుకుంది. తొలుత 5,696 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజాగా 18,799 పోస్టులు భర్తీ చేయనున్నట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అత్యధికంగా సౌత్ సెంట్రల్ రైల్వే (సికింద్రాబాద్)లో 1,364 పోస్టులు పెరిగాయి. కాగా, ఇప్పటికే రైల్వే ఉద్యోగార్థులకు వయోపరిమితిని 30 నుంచి 33 వయస్సుకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్లికేషన్ ప్రక్రియ పూర్తి కాగా, జూలై, ఆగస్టులో సిబిటి1 పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు https://www.rrbcdg.gov.in/ వెబ్‌సైట్‌లో చూడాలని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. కంప్యూటర్ ఆధారిత ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.19,900 రూ.63,200 పే స్కేలు చెల్లిస్తామని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో స్వాగత ర్యాలీ
- బిజెపి ఓట్ల శాతం పెంచిన ప్రజలకు కిషన్‌రెడ్డి సెల్యూట్
- ర్యాలీలో కేంద్రమంత్రులతో పాటు పాల్గొన్న బిజెపి ఎంపిలు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ నుంచి తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి బేగంపేట్ ఎయిర్‌పోర్టులో పార్టీ నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. మరో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు రాగా ఇద్దరికి బీజేపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర మంత్రుల రాక, వారికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర నాయకులు, ఎంపిలు విచ్చేయడంతో వారి అనుచరగణంతో బేగంపేట్ ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో భారీ ఎత్తున స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు వారికి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్దారు. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఇరువురు మంత్రులు, రాష్ట్రంలో గెలిచిన బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ హైదరాబాద్ వచ్చి అదే రోజు కరీంనగర్ వెళ్లిపోయారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నేరుగా కరీంనగర్ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కాగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అన్ని వర్గాలు ఆదరించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతాన్ని 35 శాతానికి పెంచి జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్శించేలా చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ తెలంగాణ తరఫున సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన ర్యాలీలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఇటీవల ఎన్నికైన ఎంపీలు, బీజేపీ ముఖ్య నేతలు నాంపల్లి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరారు. దారిపొడవునా ప్రజలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రసూల్‌పురా, ప్యారడైజ్, రాణిగంజ్, కవాడిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ, హిమాయత్ నగర్ మీదుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పలువురు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో రాజగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెంకటరెడ్డి రాజు

మన తెలంగాణ/అమరావతి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చాంబర్స్ ఛైర్మన్ వెంకటరెడ్డి రాజు కోరా రు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కలిసిన కన తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణాలు, కులాలు, మతాలు, బంధుత్వాలతో ప్రమేయం లేకుండా మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

రోడ్లు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర రోడ్లు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో గడ్కరీని ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

నీట్, నెట్‌పై కేంద్ర మంత్రి ఇంటి వద్ద నిరసనలు

25 మందికి పైగా విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ: యుజిసి నెట్ పరీక్ష రద్దు, నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియచేస్తున్న వివిధ విద్యార్థి సంఘాల సభ్యులు, వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పాతిక మందికి పైగా విద్యార్థులను ఢిల్లీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం వెలుపల, ఆ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నివాసం వెలుపల నిరసన తెలియచేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎ, డివైఎఫ్ వంటి విద్యార్థి సం ఘాలకు చెందిన సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ నిరసనలలో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) పదేపదే విఫలమవుతోందని, ఎన్‌టిఎను పూర్తిగా రద్దు చేయాలని జెఎన్‌యు విభాగమైన ఎఐఎస్ఎ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నిరసనలో పాల్గొన్న విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని, వారిపై దాడి చేశారని వి ద్యార్థి సంఘాలు ఆరోపించాయి. విద్యార్థులను అవహేళన చే స్తూ వారిపై దౌర్జన్యానికి పోలీసు లు పాల్పడ్డారని ఎస్‌ఎఫ్‌ఐ ఆరోపించాయి. అయితే ఈ ఆరోపణలను పోలీసులు ఖండించారు. హై సెక్యూరిటీ జోన్లలో సెక్షన్ 144 అమలులో ఉందని, ఇక్కడ నిరసనలకు ముందస్తు తీసుకోవలసి ఉంటుందని వారు చెప్పారు.

యుద్ధాన్ని ఆపగలరు.. పేపర్ లీకులు ఆపలేరు

- విపక్షాల దెబ్బకు మానసికంగా కూలిపోయిన ప్రధాని
- ప్రభుత్వాన్ని నడపడానికి ఇక అష్టకష్టాలు
- స్పీకర్ ఎంపిక తప్ప విద్యార్థుల వెతలు పట్టవు
- ప్రధాని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసినెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నాపత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, విన్నపంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉంది ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది

విద్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇసుమంత పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మానసిక ఆశ్రయం చారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. "ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్ గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్తుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యంకాదా లేక ఆపడం ఇష్టం లేదా" అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరింపచేస్తున్న ఆరోపణ ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రక్రియ పాటించాలన్నారు. అయితే ఆయన ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటారని రాహుల్ పేర్కొన్నారు... పార్లమెంట్‌లో లేవనెత్తుతామని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

ఆల్ఫాహోటల్‌కు రూ. లక్ష జరిమానా

సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు, పలు హోటల్లకు నోటీసులు

మన తెలంగాణ/సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్లులో ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రత్యేకంగా నగరంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ భాగంగా జరిమానాలు విధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోటల్స్‌ను మూసివేయిస్తున్నారు. గత రెండు రోజులు సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన మటన్, ఫ్రిజ్‌లో నిల్వ వుంచిన మటన్, చికెన్, ఇతర తినుబండారాలను అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ఆల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్, రాజ్ బారీలో ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించక పోవడం, ఆహారశుభ్రత, మంచినీటి సదుపాయం లేకపోవడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉండటం, ఎలుకలు సంచరిస్తుండటం, కుళ్లిపోయిన మాంసం, ఫ్రిజ్‌లో రోజుల తరబడి నిలువ చేసిన ఆహార పదార్థాలను వేడి చేసి విక్రయించడం వంటి అనేక లోపాలు తనిఖీల్లో బయటపడ్డాయని అధికారులు తెలిపారు. ఆల్ఫా హోటల్‌లో ఆల్ఫా పేరుతో బ్రెడ్, ఐస్ క్రీంలపై మ్యానుఫాక్చరింగ్, ఎక్స్‌పైరీ డేట్ లేకుండా ఐస్‌ఎస్‌ఐ ప్రమాణాలు పాటించకుండా విక్రయించడాన్ని గుర్తించామని తెలిపారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించకుండా విక్రయించినందుకు కొనసాగిస్తున్న ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి లక్ష రూపాయాల జరిమానా విధించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను కోరిన టిఎన్జీవో నేతలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పెండింగ్ డిఎలను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను టిఎన్జీవో నేతలు కోరారు. శుక్రవారం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు లాభం కలిగే వి డిఎలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుకున్నామన్నారు. దానిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజకీయ జే ఏ సి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ను టీఎన్జీవో కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆ

చార్య కోదండరాం సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకు వచ్చి పెండింగ్ డిఎ విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ఉమాదేవి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి-1998 క్వాలిఫైయర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

సిఎం రేవంత్‌కు క్వాలిఫైడ్స్ సంఘం వినతి

మన తెలంగాణ/హైదరాబాద్: డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అరిగోసపడుతున్నారు. చేతికొచ్చిన ఉద్యోగం అధికారుల అక్రమాలు, అవకతవకలకు చేజారిపోయింది. అర్హులైన క్వాలిఫైయర్లను పక్కన పెట్టి అడ్డదారిలో అక్రమార్కుల కొంతమంది నాన్‌లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించి దారుణమైన అన్యాయం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమకు జరిగిన అన్యాయంపై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో విజయం సాధించినా... ఇప్పటివరకు అధికారంలో ఉన్న వారు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చాలా సందర్భాల్లో 1998 క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, అసెంబ్లీ సాక్షిగా అభయం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రగతిభవన్‌కు పిలిపించుకొని ఉద్యోగాలు కల్పిస్తామని, కలవరపడొద్దని చెప్పారని అన్నారు. కానీ... ఆయన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యపట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతున్నామని, రెండు వేల మంది క్వాలిఫైడ్స్ కుటుంబాలలో వెలుగులు ప్రసరింపచేయాలని వేడుకుంటున్నామని తెలియజేశారు. 21వ తేదీనాటి కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నామని నర్సింహారెడ్డి ఆ ప్రకటనలో అభ్యర్థించారు. నిరుడు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 4,534 మంది క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇచ్చారని, రేవంత్ కూడా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి తమను ఆదుకోవాలని ఆయన ఆ ప్రకటనలో అభ్యర్థించారు.

మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి

- ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
- మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సీతక్క సమీక్ష

మన తెలంగాణ/హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలెప్‌మెంట్ అధికారులు, అదనపు రూరల్ డెవలెప్‌మెంట్ అధికారులతో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయనితో కలిసి మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నమని అన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరా లు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదగాలి

కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కల్తీ వస్తువుల పైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్వాలిటీ పైమహిళా శక్తి క్యాంటిన్లు రాజీ పడొద్దని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సంప్రదాయిక పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించి, మార్పు చూపించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఆర్‌డిఓలను, అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. అదే స్ఫూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరించాలని సూచించారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందని వివరించారు. రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మహి ళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ లను అధికారులు గుర్తించాలని సూచించారు. ఆర్డీఓలు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అందు కోసం వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయుత నందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. మ హిళా పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని, ప్రభుత్వ రాయితీల వరకు మహిళా సంఘాలకు క లెక్టర్లు సహకరించాలన్నారు.

ఆగస్టు 15న మరో జత యూనిఫాం ఇవ్వాలి

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యలను పారదోలేలా అధికారులు సన్న ద్ధం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యా నిఫామ్ ఇచ్చేలా అధికారులు కార్యచరణ సిద్దం చేయాల ని ఆదేశించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సీఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంగా అడుగులు వేయాలని కోరా రు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించిన సంతృప్తి లేదన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామన్న సంతృప్తి అధికారులకు కలిగినప్పుడే ప్రభుత్వం విజయవంతం అవుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఆర్‌డి సీఈఓ కాత్యాయనీ, పిఆర్ అండ్ ఆర్‌డి స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వంద మంది డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్యరూపం ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నేడు 2 గంటలకు రెండు మహిళా శక్తి క్యాంటిన్లను మంత్రి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో స్వాగత ర్యాలీ
- బిజెపి ఓట్ల శాతం పెంచిన ప్రజలకు కిషన్‌రెడ్డి సెల్యూట్
- ర్యాలీలో కేంద్రమంత్రులతో పాటు పాల్గొన్న బిజెపి ఎంపిలు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ నుంచి తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి బేగంపేట్ ఎయిర్‌పోర్టులో పార్టీ నాయకులు గురువారం ఘనస్వాగ తం పలికారు. మరో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ క రీంనగర్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు రాగా ఇద్దరికి బీజేపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర మంత్రుల రా క, వారికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర నాయకులు, ఎంపిలు విచ్చేయడంతో వారి అనుచరగణంతో బేగంపేట్ ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో భారీ ఎత్తున స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సం దర్భంగా మహిళా నేతలు వారికి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్దారు. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఇరువురు మంత్రులు, రాష్ట్రంలో గెలిచిన బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మ ణ్ తదితరులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ హైదరాబాద్ వచ్చి అదే రోజు కరీంనగర్ వెళ్లిపోయారు. అక్క డ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నేరుగా కరీంనగర్ నుంచి బేగంపేట ఎయి ర్‌పోర్టుకు చేరుకున్నారు. కాగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అన్ని వర్గాలు ఆ దరించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతాన్ని 35 శాతానికి పెంచి జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించేలా చేసిన పార్టీ కార్యకర్తలు, నా యకులు, ప్రజలకు ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ తెలంగాణ తరపున సెల్యూ ట్ చేస్తున్నానని చెప్పారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన ర్యాలీలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పా టు ఇటీవల ఎన్నికైన ఎంపీలు, బీజేపీ ముఖ్య నేతలు నాంపల్లి బీజేపీ కార్యాలయా నికి ర్యాలీగా బయలుదేరారు. దారిపొడవునా ప్రజలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రసూల్‌పురా, ప్యారడైజ్, రాణిగంజ్, కవాడిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ, హిమాయత్ నగర్ మీదుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మ ణ్, పలువురు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో రాజగోపాల్‌రెడ్డికి స్థానం కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెంరెడ్డి రాజు

మన తెలంగాణ/అమరావతి : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెంరెడ్డి రాజు కోరారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలమైన ముద్రవేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణలు, కులాలు, మతాలు, బంధుత్వాలతో ప్రమేయం లేకుండా మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరుకున్నట్లు వెల్లడించారు.

రోడ్డు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకరించండి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సహకరించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీలో గడ్కరీని ఆయన గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

నీట్, నెట్‌పై కేంద్ర మంత్రి ఇంటి వద్ద నిరసనలు

25 మందికి పైగా విద్యార్థుల అరెస్టు

న్యూఢిల్లీ: యుజిసి నెట్ పరీక్ష రద్దు, నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియచేస్తున్న వివిధ విద్యార్థి సంఘాల సభ్యులు, వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పాతిక మందికి పైగా విద్యార్థులను ఢిల్లీ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యాలయం వెలుపల, ఆ శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నివాసం వెలుపల నిరసన తెలియచేస్తున్న విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్ఎస్‌యు, ఎఐఎస్ఎ, డిఎస్ఎఫ్, కెవైఎస్, ఎన్ఎస్‌యుఐ వంటి విద్యార్థి సంఘాలకు చెందిన సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ నిరసనలలో పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) పదేపదే విఫలమవుతోందని, ఎన్‌టిఎని పూర్తిగా రద్దు చేయాలని జెఎన్‌యు విభాగమైన ఎఐఎస్ఎ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నిరసనలలో పాల్గొన్న విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారని, వారిపై దాడి చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. విద్యార్థినులను అవహేళన చేస్తూ వారిపై దౌర్జన్యానికి పోలీసులు పాల్పడ్డారని ఎన్ఎస్‌యుఐ ఆరోపించాయి. అయితే ఈ ఆరోపణలను పోలీసులు ఖండించారు. హై సెక్యూరిటీ జోన్‌లో సెక్షన్ 144 అమలులో ఉందని, ఇక్కడ నిరసనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని పోలీసులు తెలిపారు.

ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్న పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి

ప్రభుత్వానికి జాక్టో వినతి

మన తెలంగాణ / హైదరాబాద్ : గత ప్రభుత్వం శాసన సభలో ప్రకటించిన 5,571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వాటిని వెంటనే మంజూరు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జిఒ నెం. 11, 12 లను సవరించి అందరు ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో గత తొమ్మిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, గత ఐదేళ్లుగా బదిలీలు లేక విద్యా వ్యవస్థలో అనేక కోర్టు కేసులతో సతమతమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పదోన్నతులు, బదిలీలు మల్టీజోన్ –1 పూర్తి గావించి మల్టీ జోన్–2 కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ దేవసేన, అడిషనల్ డైరెక్టర్ లింగయ్యలకు జాక్టో నాయకులు సదానందం గౌడ్, కె.కృష్ణుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి మల్టీ జోన్–1 ప్రమోషన్‌లలో ఒక ఉపాధ్యాయుడికి మూడు సబ్జెక్టులలో ప్రమోషన్ రావడంతో ఆయన జాయిన్ అయిన సబ్జెక్టు గాకుండా మిగిలిన ఖాళీలు ఈ షెడ్యూల్‌లోనే పూర్తి చేసే పోరాటంలో సబ్జెక్టు కోరుతూ అధిగమించాలని సూచించారు. పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్ కంటే ముందు ఖాళీగా ఉన్న 900 పైగా పోస్టులకు అర్హతగల ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. మల్టీజోన్ –1లో బదిలీలు, పదోన్నతులలో జరిగిన పొరపాటులను సవరించి వారికి న్యాయం చేయాలని, మల్టీజోన్ II లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కోరారు.

శ్రీశైలంకు పెరిగిన వరద ప్రవాహం

జూరాల ఫుల్.. నీటి విడుదల ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానదిలో వరద ప్రవాహం క్రమేపి పుంజుకుంటూ వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 7113క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టులో నీటిమట్టం 814.60అడుగులకు చేరువగా, నీటి నిలువ 37.14టిఎంసీలకు చేరింది. ఎగువన జూరాల ప్రాజెక్టులో నీటి నిలువ గరిష్ట స్థాయికి చేరుకుంది. జూరాల జలాశయం పూర్తి స్థాయి నీటి నిలువ సామర్థ్యం 9.65టిఎంసీలు కాగా గురువారం 8.94టిఎంసీల నీరు నిలువ ఉంది. ఎగువ నుంచి 2829 క్యూసెక్కుల నీరు చేరుతోంది. దీంతో జూరాల ప్రాజెక్టు నుంచి నీటివిడుదలను ప్రారంభించారు. నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల, కోయిల్ సాగర్‌తోపాటు సమాంతర కాలువలకు నీటి విడుదలను ప్రారంభించారు. జూరాలకు వస్తున్న నీటిని కాలువలకు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర నదిలో కూడా వరద ప్రవాహాలు పెరుగుతూ వస్తున్నాయి. సుంకేసుల బ్యారేజిలోకి ఎగువ నుంచి 1450క్యూసెక్కుల నీరు చేరుతోంది.

యుద్ధాన్ని ఆపగలరు.. పేపర్ లీకులు ఆపలేరు

- విపక్షాల దెబ్బకు మానసికంగా కూలిపోయిన ప్రధాని
- ప్రభుత్వాన్ని నడపడానికి ఇక అష్టకష్టాలు
- స్పీకర్ ఎంపిక తప్ప విద్యార్థుల వెతలు పట్టవు
- ప్రధాని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసినెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది

విద్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు. ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గట్టెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. "ఉక్రెయిన్‌రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్ గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా" అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరించాలన్న ఆలోచన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయం పైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

ఆల్ఫా హోటల్‌కు రూ. లక్ష జరిమానా

సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు, పలు హోటళ్లకు నోటీసులు

మన తెలంగాణ/సికింద్రాబాద్ : సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్డులో ఉన్న పలు హోటళ్లు, రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల నగరంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ భాగంగా జరిమానాలు విధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హోటళ్లను మూసివేయిస్తున్నారు. గత రెండు రోజులు సికింద్రాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన మటన్, ఫ్రిజ్‌లో నిల్వ వుంచిన మటన్, చికెన్, ఇతర తినుబండారాలను అధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌లో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న ఆల్ఫా హోటల్‌తో పాటు సందర్శిని హోటల్, రాజ్ బార్‌లో ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, అపరిశుభ్రత, మౌలిక సదుపాయం లేకపోవడం, కిచెన్ అపరిశుభ్రంగా ఉండటం, ఎలుకలు సంచరిస్తుండడం, కుళ్లిపోయిన మాంసం, ఫ్రిజ్‌లో రోజుల తరబడి నిలువ చేసిన ఆహార పదార్థాలను వేడి చేసి విక్రయించడం వంటి అనేక లోపాలు తనిఖీల్లో బయటపడ్డాయని అధికారులు తెలిపారు. ఆల్ఫా హోటల్‌లో ఆల్ఫా పేరుతో బ్రెడ్, ఐస్ క్రీంలపై మ్యానుఫాక్చరింగ్, ఎక్స్‌పైరీ డేట్ లేకుండా ఐఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాలు పాటించకుండా విక్రయించడాన్ని గుర్తించామని తెలిపారు. ఆహార భద్రత ప్రమాణాలను పాటించకుండా విక్రయాలను కొనసాగిస్తున్న ఆల్ఫా హోటల్‌కు నోటీసులు జారీ చేసి లక్ష రూపాయల జరిమానా విధించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.

పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను కోరిన టీఎన్జీవో నేతలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పెండింగ్ డిఏలను విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరామ్‌ను టీఎన్జీవో నేతలు కోరారు. శుక్రవారం జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు బకాయి పడిన డి. ఏ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దానిలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు మంత్రి పొన్నం ప్రభాకర్, రాజకీయ జే ఏ సి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ను టీఎన్జీవో కేంద్రసంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆచార్య కోదండరాం సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి తీసుకు వచ్చి పెండింగ్ డిఏ విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని కోరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామినేని శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు ఉమాదేవి, గోవర్దన్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌సి-1998 క్వాలిఫైయర్లకు ఉద్యోగాలు ఇవ్వాలి

సిఎం రేవంత్‌కు క్వాలిఫైడ్స్ సంఘం వినతి

మన తెలంగాణ/హైదరాబాద్: డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులు అరిగోసపడుతున్నారు. చేతికాడికి వచ్చిన ఉద్యోగం అధికారుల అక్రమాలు, అవకతవకలతో చేజారిపోయింది. అర్హులైన క్వాలిఫైయర్లను పక్కన పెట్టి అడ్డదారిలో అక్రమార్కులు కొంతమంది నాన్‌లోకల్ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా నియమించి దారుణమైన అన్యాయం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యను సానుకూలంగా పరిశీలించి తమకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిఎస్‌సి 1998 క్వాలిఫైడ్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తమకు జరిగిన అన్యాయంపై 1998 నుంచి న్యాయపోరాటం చేస్తూ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో విజయం సాధించినా... ఇప్పటివరకు అధికారంలో ఉన్న వారు కరుణించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చాలా సందర్భాల్లో 1998 క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, అసెంబ్లీ సాక్షిగా అభయం కూడా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రగతిభవన్‌కు పిలిపించుకొని ఉద్యోగాలు కల్పిస్తామని, కలవరపడొద్దని చెప్పారని అన్నారు. కానీ... ఆయన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సమస్యపట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతున్నామని, రెండు వేల మంది క్వాలిఫైడ్స్ కుటుంబాలలో వెలుగులు ప్రసరించాలని వేడుకుంటున్నామని తెలియజేశారు. 21వ తేదీనాటి కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని పరిశీలించాలని కోరుతున్నామని నర్సింహారెడ్డి ఆ ప్రకటనలో అభ్యర్థించారు. నిరుడు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 4,534 మంది క్వాలిఫైడ్స్‌కు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకున్నారని, రేవంత్ కూడా మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి తమను ఆదుకోవాలని ఆయన ఆ ప్రకటనలో అభ్యర్థించారు.

మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి

- ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట
- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై మంత్రి సీతక్క సమీక్ష

మన తెలంగాణ/హైదరాబాద్: మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహిళా ఉన్నతితోనే తెలంగాణ ప్రగతి సాధ్య పడుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు, అదనపు రూరల్ డెవలప్‌మెంట్ అధికారులతో మహిళా శక్తి రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారీపై పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈఓ కాత్యాయనితో కలిసి మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క దిశా నిర్దేశం చేశారు. ప్రజా పాలనలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నమని అన్నారు. డిమాండ్ ఉన్న వ్యాపారాల్లో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయి వాస్తవాలకు, ప్రజల అవసరా లు, వనరుల లభ్యతకు తగ్గట్టుగా బిజినెస్ మోడల్ ఉండాలని పేర్కొన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వస్తువుల ఆధారంగా వ్యాపారం చేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. ఆధార్ కేంద్రాలు, మీసేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేసేలా మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్‌గా ఎదగాలి

కొత్తగా ప్రారంభించబోయే మహిళా శక్తి క్యాంటీన్లలో రుచి, శుభ్రత బాగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని ఆకాంక్షించారు. పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జాతీయ రహదారుల వెంట, రద్దీ ప్రాంతాల్లో మహిళా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్తీ భయంతో బయట తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారని, పాలను కూడా కల్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కల్తీ వస్తువుల పైన అధికారులు, మహిళా సంఘాలు యుద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. క్వాలిటీ పైమహిళా శక్తి క్యాంటిన్లు రాజీ పడొద్దని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పల్లె రుచులను, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సంప్రదాయిక పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించి, మార్పు చూపించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన ఆర్‌డిఓలను, అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. అదే స్పూర్తితో మహిళా శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. దాన్ని మరింత పటిష్ట పరిచి సేవలను విస్తరించాలని సూచించారు. వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వమే అందజేస్తోందని వివరించారు. రానున్న ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మహి ళా సంఘాల కోసం మంచి బిజినెస్ మోడల్ లను అధికారులు గుర్తించాలని సూచించారు. ఆర్డీఓలు జిల్లాలో పర్యటించి మహిళా సంఘాల అనుభవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. అందు కోసం వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా ఆర్థికంగా సొంత కాళ్ళ మీద నిలబడేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత నందించేందుకు కలెక్టర్లతో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులు మొదలుకుని, ప్రభుత్వ రాయితీల వరకు మహిళా సంఘాలకు కలెక్టర్లు సహకరించాలన్నారు.

ఆగస్టు 15న మరో జత యూనిఫాం ఇవ్వాలి

అన్ని సమస్యలకు ఆర్థిక సమస్యలే మూల కారణమైనందున, ఆర్థిక సమస్యలను పారదోలేలా అధికారులు సన్నద్ధం కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మహిళా శక్తికి అధికారులే బ్రాండ్ అంబాసిడర్లని అన్నారు. ఆగస్టు 15 న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫామ్ ఇచ్చేలా అధికారులు కార్యచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సీఎం లక్ష్యానికి అనుగుణంగా అధికారులంగా అడుగులు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధులకైనా, అధికారులకైనా ప్రజా సేవకు మించిన సంతృప్తి లేదన్నారు. గొప్ప లక్ష్యాన్ని చేరుకున్నామన్న సంతృప్తి అధికారులకు కలిగినప్పుడే ప్రభుత్వం విజయవంతం అవుతుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఐఆర్‌డి సీఈఓ కాత్యాయనీ, పిఆర్ అండ్ ఆర్‌డి స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇఎస్‌డి కమిషనర్ రవికిరణ్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వంద మంది డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు పాల్గొన్నారు.

నేడు సచివాలయంలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం

ముఖ్యమంత్రు రేవంత్‌రెడ్డి ఆలోచనలకు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కార్యరూపం ఇచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నేడు 2 గంటలకు రెండు మహిళా శక్తి క్యాంటిన్లను మంత్రి ప్రారంభించను న్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సీతక్కతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి.

నిరుద్యోగులకు రైల్వే శాఖ శుభవార్త

దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టుల భర్తీ

సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో 1,364 పోస్టులు

మనతెలంగాణ/హైదరాబాద్: రైల్వే ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ అందించింది. దేశవ్యాప్తంగా వివిధ రైల్వే జోన్లలో 5,696 అసిస్టెంట్ లోకో పైలట్(ఏఎల్‌పి) పోస్టుల భర్తీకి రైల్వేశాఖ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో దక్షిణమధ్య రైల్వే పరిధిలో 1,364 పోస్టులను భర్తీ చేస్తున్నట్టు రైల్వే శాఖ తెలిపింది. ఈసారి పోస్టుల సంఖ్యను మూడింతలు పెంచుతూ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా నిర్ణయం తీసుకుంది. తొలుత 5,696 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా తాజాగా 18,799 పోస్టులు భర్తీ చేయనున్నట్లు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటించింది. అత్యధికంగా సౌత్ సెంట్రల్ రైల్వే (సికింద్రాబాద్)లో 1,364 పోస్టులు పెరిగాయి. కాగా, ఇప్పటికే రైల్వే ఉద్యోగార్థులకు వయోపరిమితిని 30 నుంచి 33 వయస్సుకు పెంచిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్లికేషన్ ప్రక్రియ పూర్తి కాగా, జూలై, ఆగస్టులో సిబిటి1 పరీక్ష ఉంటుంది. పూర్తి వివరాలకు https://www.rrbcdg.gov.in/ వెబ్‌సైట్‌లో చూడాలని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. కంప్యూటర్ ఆధారిత ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.19,900 రూ.63,200 పే స్కేలు చెల్లిస్తామని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు పేర్కొంది.

కేంద్రమంత్రులకు ఘనస్వాగతం

- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో స్వాగత ర్యాలీ
- బిజెపి ఓట్ల శాతం పెంచిన ప్రజలకు కిషన్‌రెడ్డి సెల్యూట్
- ర్యాలీలో కేంద్రమంత్రులతో పాటు పాల్గొన్న బిజెపి ఎంపిలు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ నుంచి తొలిసారి రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డికి బేగంపేట్ ఎయిర్‌పోర్టులో పార్టీ నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. మరో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ నుంచి బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు రాగా ఇద్దరికి బీజేపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేంద్ర మంత్రుల రాక, వారికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర నాయకులు, ఎంపిలు విచ్చేయడంతో వారి అనుచరగణంతో బేగంపేట్ ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాలు కాషాయమయంగా మారింది. బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో భారీ ఎత్తున స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు వారికి హారతులు ఇచ్చి వీరతిలకం దిద్దారు. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ఇరువురు మంత్రులు, రాష్ట్రంలో గెలిచిన బిజెపి ఎంపిలు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులతో కలిసి ర్యాలీగా నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండు రోజుల క్రితం బండి సంజయ్ హైదరాబాద్ వచ్చి అదే రోజు కరీంనగర్ వెళ్లిపోయారు. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన నేరుగా కరీంనగర్ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కాగా బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని అన్ని వర్గాలు ఆదరించాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల శాతాన్ని 35 శాతానికి పెంచి జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించేలా చేసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలకు ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ తెలంగాణ తరఫున సెల్యూట్ చేస్తున్నానని చెప్పారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో 'సెల్యూట్ తెలంగాణ' పేరుతో నిర్వహించిన ర్యాలీలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఇటీవల ఎన్నికైన ఎంపీలు, బీజేపీ ముఖ్య నేతలు నాంపల్లి బీజేపీ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరారు. దారిపొడవునా ప్రజలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రసూల్‌పురా, ప్యారడైజ్, రాణిగంజ్, కవాడిగూడ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు, నారాయణగూడ, హిమాయత్ నగర్ మీదుగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో బిజెపి ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పలువురు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.